# భజగోవిందం (మోహ ముద్గర) (శ్రీశంకర)

**(పాఠకులకు ఒక మనవి: భజ గోవిందం శ్లోకములలో వివిధ పుస్తకాల్లో/వెబ్ సైట్లలో స్వల్పముగా తేడాలు కనిపించాయి. కంచి కామకోటి వారి సంస్కృత పాఠము మరియూ "Sanskritdocuments.org' వారి పాఠము ను ఆధారము గా ఈ సంకలనము చేయడము జరిగింది. తెలుగు అర్థాలకు ఏమైన సవరణలు అవసరమైతే దయ చేసి తెలియచెయ్యవలసినది)**

1. భజ గోవిందం భజ గోవిందం గోవిందం భజ మూఢమతే |
సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి డుకృఙ్కరణే ||

*ఓ మూర్ఖుడా! గోవిందుని పదే పదే ఆరాధించు, మీ మరణ సమయంలో "డుకృఙ్కరణే" అనే వ్యాకరణ నియమాలు మిమ్మల్ని రక్షించలేదు*

2. మూఢ జహీహి ధనాగమతృష్ణాం – కురు సద్బుద్ధిం మనసి వితృష్ణామ్|
యల్లభసే నిజకర్మోపాత్తం – విత్తం తేన వినోదయ చిత్తమ్ ||

*ఓ మూర్ఖుడా! సంపదను కూడబెట్టుకోవాలనే కోరికను విడిచిపెట్టు. వైరాగ్యభావనను మనసులో నింపుకో. నీ గతం లో చేసిన పనుల ఫలితంగా నీకు ఇప్పుడు వచ్చినదానితో సంతృప్తి చెందు.*

3. నారీస్తనభరనాభీదేశం – దృష్ట్వా మా గా మోహావేశమ్ |
ఏతన్ మాంసవసాది వికారం – మనసి విచింతయ వారం వారమ్ ||

*మహిళల శరీర భాగాలపై వెర్రి వ్యామోహం వద్దు ఇవి ఒత్తి మాంసపు ముద్దలే తప్ప మరేమీ కాదు. ఈ విషయాన్ని మళ్లీ మళ్లీ గుర్తుంచుకోవడం మరచిపోవద్దు*

4. నలినీదల గత జలమతి తరలం – తద్వజ్జీవిత మతిశయ చపలమ్ |
విద్ధి వ్యాధ్యభిమానగ్రస్తం – లోకం శోకహతం చ సమస్తమ్ ||

*తామర ఆకు మీద వర్షపు బిందువులవలే మనిషి జీవితం మిక్కిలి చంచలమైనది.  ప్రపంచమంతా రోగం, అహం, దుఃఖం తో నిండి శోకిస్తున్నదని  తెలుసుకో*

5. యావద్ విత్తోపార్జనసక్త– స్తావ న్నిజపరివారో రక్తః |
పశ్చాజ్జీవతి జర్జరదేహే – వార్తాం కోఽపి న పృచ్ఛతి గేహే ||

*మీరు డబ్బు సంపాదించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నంత కాలం మీపై ఆధారపడిన వారు మీకు ఎంతో చేరువ గా ఉంటారు. కానీ అనారోగ్యం తో మంచం మీద ఉన్నప్పుడు ఎవరూ మీపై ప్రేమ  చూపించరు*

6. యావత్పవనో నివసతి దేహే – తావత్పృచ్ఛతి కుశలం గేహే |
గతవతి వాయౌ దేహాపాయే – భార్యా బిభ్యతి తస్మిన్కాయే ||

*శరీరంలో శ్వాస ఉన్నంత కాలం, ఇంట్లో అందరూ క్షేమం గురించి అడుగుతారు. ఒకసారి శ్వాస వదిలి, ఆత్మ శరీరం నుండి విడిపోతే, అతని భార్య కూడా శవం భయంతో దూరంగా వెళ్ళిపోతుంది.*

7. బాలస్తావత్క్రీడాసక్తః – తరుణస్తావత్తరుణీసక్తః |
వృద్ధస్తావచ్చిన్తాసక్తః – పరమే బ్రహ్మణి కోఽపి న సక్తః ||

*బాలుడు ఆటలపై మనసు పెడతాడు, యువకుడు యువతులపై మనస్సు పెడతాడు, ముసలివాడు చింతపై మనసు పెడతాడు; పరబ్రహ్మ పై మాత్రము ఎవడూ మనసు పెట్టడు*

8. కా తే కాన్తా కస్తే పుత్రః – సంసారోఽయమతీవ విచిత్రః |
కస్య త్వం కః కుత ఆయాత – స్తత్త్వం చిన్తయ తదిహ భ్రాతః ||

*నీ భార్య ఎవరు? నీ కొడుకు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చావు? ఈ సంసారం చాలా విచిత్రమైనది. నీవు ఎవరి వద్ద ఉన్నావు? నువ్వు ఎక్కడ నుండి వచ్చావు? ఓ సోదరా! తత్వమునాలోచించు.*

9. సత్సఙ్గత్వే నిస్సఙ్గత్వం – నిస్సఙ్గత్వే నిర్మోహత్వమ్ |
నిర్మోహత్వే నిశ్చలతత్త్వం – నిశ్చలతత్త్వే జీవన్ముక్తిః ||

*సత్సంగం ద్వారా లౌకిక విషయాలపై నిరాసక్తి, తద్వారా నిర్మోహత్వం , నిర్మోహత్వం ద్వారా నిశ్చలత్వం నిశ్చలత్వం ద్వారా జీవన్ముక్తి కలుగుతుంది*

10.వయసి గతే కః కామవికారః – శుష్కే నీరే కః కాసారః |
క్షీణే విత్తే కః పరివారః – జ్ఞాతే తత్త్వే కః సంసారః ||

*యవ్వనం పోయినప్పుడు కామవికార మెక్కడ? నీరు ఎండిపోతే సరస్సు ఏమి ఉపయోగం?సంపద పోయాక బంధువులు ఎక్కడున్నారు?ఈ నిజం తెలిసినపుడు (తత్వజ్ఞానం ఏర్పడినప్పుడు) ఇంకెక్కడ సంసారం?*

11.మా కురు ధనజనయౌవనగర్వం – హరతి నిమేషాత్కాలః సర్వమ్ |
మాయామయమిదమఖిలం హిత్వా – బ్రహ్మపదం త్వం ప్రవిశ విదిత్వా ||

*సంపదను, స్నేహితులను, యవ్వనాన్ని చూసి గర్వపడకు. వీటినన్నిటిని కాలం ఒక నిమిషం లో హరించును. మాయా మయమైన ఈ ప్రపంచాన్ని విడిచి జ్ఞానివై బ్రహ్మపదము ను పొందుము,*

12.దినయామిన్యౌ సాయం ప్రాతః – శిశిరవసన్తౌ పునరాయాతః |
కాలః క్రీడతి గచ్ఛత్యాయుః – తదపి న ముఞ్చత్యాశావాయుః ||

*పగలు – రాత్రి, ప్రాతఃకాలం–సాయంకాలం, శిశిరఋతువు– వసంతఋతువు, ఇవన్నీ పదేపదే వస్తాయి, పోతాయి; కాలం ఆటలాడుచున్నది. ఆయుష్షు క్షీణిస్తోంది అయినా ఆశ విడువకుంది*

13.కా తే కాన్తా ధనగతచిన్తా– వాతుల కిం తవ నాస్తి నియన్తా |
త్రిజగతి సజ్జనసఙ్గతిరేకా– భవతి భవార్ణవతరణే నౌకా ||

*ఓ వెర్రివాడా? భార్య, సంపద వగైరాల గురించి చింత ఎందుకు, ; నీకు దారి చూపించే వాడే లేడా? ముల్లోకాలలో దీనికి ఒకే మార్గం ఉంది, సత్పురుష సాంగత్యం  అనే నావ మాత్రమే నిన్ను ఈ సంసార సముద్రం నుంచి దాటించగలదు*

14.జటిలో ముణ్డీ లుఞ్ఛితకేశః – కాషాయామ్బరబహుకృతవేషః |
పశ్యన్నపి చ న పశ్యతి మూఢో – హ్యుదరనిమిత్తం బహుకృతవేషః ||

*జటలు, శిరో ముణ్డనాలు, జుట్టు కత్తిరించుకొన్నవాడు, చిత్ర విచిత్ర వేష ధారణలు, వైవిధ్యభరితమైన నామధేయాలు ఇవన్నీ నిజానికి పొట్టాపోషణకే. మూర్ఖుడు మాత్రం ఇవి అన్నీ చూస్తూనే ఉన్నా గ్రహించలేకున్నాడు*

15.అఙ్గం గలితం పలితం ముణ్డం – దశనవిహీనం జాతం తుణ్డమ్ |
వృద్ధో యాతి గృహీత్వా దణ్డం – తదపి న ముఞ్చత్యాశాపిణ్డమ్ ||

*శరీరం పటుత్వం తగ్గిపోఇంది; తల పూర్తిగా నెరిసిపోఇంది; నోట్లో పళ్ళు లేవు; ముసలివాడై ఒక కర్ర సహాయం తో అటూ ఇటూ కదులుతాడు; అప్పుడు కూడా అతని హృదయంలో మోహం చేతుల్లో ఒక కీలుబొమ్మగా నే ఉంటాడు*

16.అగ్రే వహ్నిః పృష్ఠే భానుః – రాత్రౌ చుబుకసమర్పితజానుః |
కరతలభిక్షః తరుతలవాసః – తదపి న ముఞ్చత్యాశాపాశః ||

*ముందు అగ్నిని వెనుక సూర్యుని ఉంచుకొని చలికాచు కొనుచూ, రాత్రులలో మోకాలుపై గడ్డము నుంచి, చేతులతో భిక్షస్వీకరిస్తూ, చెట్టు క్రింద నివసించువానిని కూడా ఆశాపాశం వదులుటలేదు*

17.కురుతే గఙ్గాసాగరగమనం – వ్రతపరిపాలనమథవా దానమ్ |
జ్ఞానవిహీనః సర్వమతేన – ముక్తిం న భజతి జన్మశతేన ||

*ఎన్ని తీర్థయాత్రలకు వెళ్ళినా, ఎన్ని గంగా స్నానాలు చేసినా, ఎన్ని ఉపవాసాలు ఆచరిస్తున్నా, ఎన్ని దాన ధర్మాలు చెస్తున్నా; ఆత్మజ్ఞానం లేని వాడు, వంద జన్మలకైనా ముక్తిపొందలేడు.*

18.సురమందిరతరుమూలనివాసః – శయ్యా భూతలమజినం వాసః |
సర్వపరిగ్రహభోగత్యాగః – కస్య సుఖం న కరోతి విరాగః || ౧౮||

*గుడిలో చెట్టుక్రింద నివాసం, నేలపై నిద్ర, తోలును వస్త్రంగా ధరించుట, దేనినీ స్వీకరించకపోవుట, భోగముఅనుభవించక పోవుట, అను వైరాగ్యము ఎవడికి సుఖమివ్వదు?*

19.యోగరతో వా భోగరతో వా – సఙ్గరతో వా సఙ్గవిహీనః |
యస్య బ్రహ్మణి రమతే చిత్తం – నన్దతి నన్దతి నన్దత్యేవ ||

*యోగము నాచరించువాడు కానీ, సుఖముల ననుభవించువాడు కానీ, బంధములు పెంచుకొనువాడు కానీ – తెంచుకొనేవాడు కానీ, ఎవడి మనస్సు పరబ్రహ్మమునందు లగ్నమగునో వాడు ఆనందిచుచునే ఉండును*

20.భగవద్గీతా కిఞ్చిదధీతా– గఙ్గాజలలవకణికా పీతా |
సకృదపి యేన మురారిసమర్చా– క్రియతే తస్య యమేన న చర్చా ||

*కొంచెమైనా భగవద్గీత చదివి, ఒక క్షణమైనా గంగా జలము త్రాగి, ఒకసారైనా విష్ణువును పూజించిన వానిని యముడేమి చెయ్యగలడు?*

21.పునరపి జననం పునరపి మరణం– పునరపి జననీజఠరే శయనమ్ |
ఇహ సంసారే బహుదుస్తారే– కృపయాఽపారే పాహి మురారే ||

*మరల పుట్టుక, మరల మరణము, మరల తల్లి గర్భంలో నివాసము అను దాటలేని అపారమైన సముద్రము నుండి ఓ కృష్ణా! దయతో నన్ను రక్షించుము*

22.రథ్యాచర్పటవిరచితకన్థః- పుణ్యాపుణ్యవివర్జితపన్థః |
యోగీ యోగనియోజితచిత్తో- రమతే బాలోన్మత్తవదేవ ||

*కూడలిలో దొరికిన గుడ్డపీలికలను కట్టుకొని, పాపపుణ్యములంటని కర్మల నాచరిస్తూ, యోగముచే చిత్తవృత్తులను నిరోధించు యోగి, బాలుని వలే, ఉన్మత్తుని వలే ఆనందించుచుండును*

23.కస్త్వం కోఽహం కుత ఆయాతః – కా మే జననీ కో మే తాతః |
ఇతి పరిభావయ సర్వమసారమ్ – విశ్వం త్యక్త్వా స్వప్నవిచారమ్ ||

*నేనెవరు? నీవెవరు? ఎక్కడినుండివచ్చావు? నా తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? స్వప్నము వలే ఈ ప్రపంచాన్ని విడిచి అంతా నిస్సారమే అని భావించు*

24.త్వయి మయి చాన్యత్రైకో విష్ణుః – వ్యర్థం కుప్యసి మయ్యసహిష్ణుః |
భవ సమచిత్తః సర్వత్ర త్వం – వాఞ్ఛస్యచిరాద్యది విష్ణుత్వమ్ ||

*నాలో నీలో అందరిలో ఉన్నది పరమాత్మ ఒక్కడే. అసహనము తో నాపై అనవసరముగా కోపిస్తున్నావు. నీవు విష్ణుత్వము పొందాలంటే నీవు ఎల్లప్పుడూ సమాన భావము పొందుము.*

25.శత్రౌ మిత్రే పుత్రే బన్ధౌ – మా కురు యత్నం విగ్రహసన్ధౌ |
సర్వస్మిన్నపి పశ్యాత్మానం – సర్వత్రోత్ సృజ భేదాజ్ఞానమ్ ||౨౫||

*శీఘ్రంగా పరమాత్మను పొందదలిస్తే, శత్రువులతో విరోధము, మిత్రులు, పుత్రులు, బంధువులతో స్నేహము కోసము ప్రయత్నించక అంతటా పరమాత్మనే చూడుము, విభేదమును విడువుము*

26.కామం క్రోధం లోభం మోహం – త్యక్త్వాఽఽత్మానం భావయ కోఽహమ్ |
ఆత్మజ్ఞానవిహీనా మూఢా– స్తే పచ్యన్తే నరకనిగూఢాః ||

*కామ, క్రోధ, లోభ, మోహములను వదలి నిన్ను నువ్వు తెలుసుకో. ఆత్మజ్ఞానం లేని మూఢులు నరకంలో పడి పీడింపబడెదరు*

27.గేయం గీతానామసహస్రం – ధ్యేయం శ్రీపతిరూపమజస్రమ్ |
నేయం సజ్జనసఙ్గే చిత్తం – దేయం దీనజనాయ చ విత్తమ్ ||

*భగవద్గీత – విష్ణుసహస్రనామ పారాయణలు చేయుము. ఎల్లప్పుడూ విష్ణువును ధ్యానించుము. మనస్సును సత్పురుషుల సాంగత్యమునందుంచుము. దీనులకు దానము చేయుము.*

28. సుఖతః క్రియతే రామాభోగః – పశ్చాద్ధన్త శరీరే రోగః |
యద్యపి లోకే మరణం శరణం – తదపి న ముఞ్చతి పాపాచరణమ్ || ౨౮||

*స్త్రీ సంగమము సుఖముగ చేయవచ్చును, కానీ తరువాత రోగాలు వచ్చును. లోకంలో మరణమే శరణమని తెలిసినా మానవుడు పాపము చేయుట మానడు.*

29.అర్థమనర్థం భావయ నిత్యం – నాస్తితతః సుఖలేశః సత్యమ్ |
పుత్రాదపి ధనభాజాం భీతిః – సర్వత్రైషా విహితా రీతిః ||

*ధనము అనర్ధమని ఎల్లప్పుడూ భావించుము. నిజముగా డబ్బు వలన సుఖము లేదు. ఇది సత్యం. ధనవంతుడు పుత్రుని నుండి కూడా భయపడును. ఇదే అంతటా ఉన్న రీతి*

30.ప్రాణాయామం ప్రత్యాహారం – నిత్యానిత్య వివేకవిచారమ్ |
జాప్యసమేతసమాధివిధానం – కుర్వవధానం మహదవధానమ్ ||

*ప్రాణాయామము, ఇంద్రియాలకు పోషణ అందించే వాటిని ఉపసంహరించుకోవడం, నిత్యా–అనిత్య వస్తు వివేకము, జపముతో కలసిన సమాధిస్థితి– ఏకాగ్రత– వీటిని శ్రద్ధగా ఆచరించుము*

31.గురుచరణామ్బుజనిర్భరభక్తః – సంసారాదచిరాద్భవ ముక్తః |
సేన్ద్రియమానసనియమాదేవం – ద్రక్ష్యసి నిజహృదయస్థం దేవమ్ ||

గురుగారి పాదపద్మములపై భక్తి నుంచి తొందరగా సంసారమునుండి బయటపడుము. ఇంద్రియములను మనస్సుని నియమించినచో నీ హృదయము లో ఉన్న పరమాత్మను చూడగలవు

భజ గోవిందం భజ గోవిందం గోవిందం భజ మూఢమతే |
సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి డుకృఞ్కరణే